**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 261 సోమవారం, ఏప్రిల్ 21, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2

# హైదరాబాద్‌లో ఎకో టౌన్!

**కిటాక్యుషు-హైదరాబాద్ మధ్య సిస్టర్ సిటీ ఒప్పందంపై చర్చ**

**వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పునరుద్ధరణలో సహకారం..**

**సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాల్లో కూడా..**

**జపాన్ కంపెనీలతో సీఎం రేవంత్ బృందం ఎల్ఓఐ ఒప్పందం**



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఎకో టౌన్ ఏర్పాటు, అలాగే సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పునరుద్ధరణ వంటి రంగాల్లో సహకారం కోసం ప్రముఖ జపనీస్ ఎకో టౌన్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ) రూపంలో ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్సీ, నిప్పన్ స్టీల్ ఇంజనీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమిటా హోల్డింగ్స్ వంటి కంపెనీలు వీటిల్లో ఉన్నాయి. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ రైజింగ్ బృందం ఆదివారం అక్కడి కిటాక్యుషు నగరాన్ని సందర్శించి ఈ మేరకు పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. హైదరాబాద్, కిటాక్యుషు నగరాల మధ్య బలమైన బంధానికి ఈ ఒప్పందాలు నిదర్శనమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. రెండు నగరాల మధ్య పరస్పర సహకారం కోసం మేయర్ కజుషియా టేకుచి ఆలోచన మేరకు 'సిస్టర్ సిటీ'ఒప్పందం చేసే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. సత్వర అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, పర్యావరణ పరిరక్షణ పట్ల

(మిగతా 2వ పేజీలో)


# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది: సీఎం చంద్రబాబు

**75వ జన్మదినం వేళ శుభాకాంక్షల వెల్లువ**

**ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు**

**తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ప్రకటన**

**ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలని పునరుద్ఘాటన**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు పార్టీలకు అతీతంగా జాతీయ స్థాయిలో నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు, టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు సైతం చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందని పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని తన పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు సంకల్పం ప్రకటించారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని పునరుద్ఘాటించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో ఈ మేరకు పోస్టు చేశారు. "నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం%ొ% అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం

(మిగతా 2వ పేజీలో)

## మగవారి హక్కుల కోసం.. పురుష సత్యాగ్రహం




న్యూఢిల్లీ: మహిళా కమిషన్ మాదిరిగానే.. పురుషులకూ ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే డిమాండ్ హస్తినలో మార్మోగింది. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో శనివారం 'పురుష సత్యాగ్రహం' చేపట్టారు. సేవ్ ఇండియా ఫ్యామిలీ సంస్థ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. పురుషులు, భర్తల హక్కుల కోసం పోరాడుతున్న దేశంలోని సుమారు 40 ఎన్జీవోల ప్రతినిధులు 1,000 మందికి పైగా హాజరయ్యారు. వారిలో.. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు వంద మంది సహా.. ఇటీవల భార్యల చేతుల్లో హత్యకు గురైన, భార్య వేధింపులు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న భర్తల కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. పురుషులకు ప్రత్యేక కమిషన్‌తోపాటు.. చట్టాల్లో లింగ వివక్షను రూపుమా పాలని, గృహహింస, లైంగిక వేధింపుల కేసులతో పెరుగుతున్న పురు షుల ఆత్మహత్యల నిరోధానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

## టీజీఎస్ ఆర్టీసీలో తొలిసారి పూర్తిస్థాయి నియామకాలు

**ఎస్సీ వర్గీకరణ పూర్తవటంతో మార్గం సుగమం**

**నియామక సంస్థలకు బాధ్యత అప్పగింత**

**త్వరలో అందుబాటులోకి 2 వేల మంది కొత్త డ్రైవర్లు!**




హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీలో తొలి నియామక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ఉమ్మడి రాష్ట్రంలో 2012లో చివరిసారి వివిధ కేటగిరీల్లో నియమకాలు జరిగాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పటివరకు పోస్టుల భర్తీ జరగలేదు. సుదీర్ఘ విరామం తర్వాత ఇప్పుడు ఏకంగా 3,038 పోస్టుల భర్తీకి కసరత్తు మొదలైంది. ఇప్పటివరకు ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీని సంస్థే చేపట్టే విధానం ఉండేది. తొలిసారి నియామక సంస్థలకు ప్రభుత్వం ఈ బాధ్యత అప్పగించింది. టీజీపీఎస్సీ, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డులు కేటగిరీల ప్రకారం నియామక ప్రక్రియలను చేపట్టనున్నాయి. తెలంగాణ ఆర్టీసీలో ప్రసుతం చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతినెలా సగటున 200 మంది రిటైర్ అవుతుండటంతో ఖాళీల సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతోంది. దీంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖాళీల భర్తీ చేపట్టాలని ఏడెనిమిది నెలల క్రితమే ఆర్టీసీ

(మిగతా 2వ పేజీలో)



## కేసీఆర్ మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరం

**బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణనే ఎక్కువ నష్టపోయింది**

**దేశంలో మత పిచ్చతో బీజేపీ రాజకీయాలు: కేటీఆర్**

హైదరాబాద్/ అత్తాపూర్: కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవటం తెలంగాణ సమాజానికి చారిత్రక అవసరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నా రు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవలసిన బాధ్యత తెలంగాణ సమాజంపైనే ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కు తరలివచ్చి కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లపాటు కేసీఆర్ అభివృద్ధి చేసిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ మళ్లీ వెనక్కు తీసుకెళ్తోందని

(మిగతా 2వ పేజీలో)

# భూలోకంలో అమృతం

**మజ్జిగ సమస్త దోషాలనూ హరింపచేసే మజ్జిగని మానవులు తప్పనిసరిగా తాగాలి. అమరత్వం కోసం స్వర్గంలో దేవతలకు అమృతాన్ని, భూమ్మీద మానవులకు మజ్జిగని ఇచ్చాడు**

**అమరత్వం యథా స్వర్గం దేవానామమృతాద్భవేత! తక్రాద్భూమౌ తథా నృణామమరత్వం హి జాయతే**



సమస్త దోషాలనూ హరింపచేసే మజ్జిగని మానవులు తప్పనిసరిగా తాగాలి. అమరత్వం కోసం స్వర్గంలో దేవతలకు అమృతాన్ని, భూమ్మీద మానవులకు మజ్జిగని ఇచ్చాడు పరమాత్ముడు. మంచినీళ్లు అడిగితే మజ్జిగ ఇచ్చి పంపే సంస్కృతి మనది. మజ్జిగ లేదా చల్లకూ... తెలుగువారికీ అనుబంధం అనాదిగా ఉంది.

క్షేమాంకరుడు తన 'క్షేమకుతూహలం' గ్రంథంలో మజ్జిగతో అనేక ప్రయోగాలు చెప్పాడు. మజ్జిగని సంస్కృతంలో 'తక్రం' అంటారు. 'తక్రం' ఆరోగ్య పరిరక్షణకు, వ్యాధి నివారణకూ పనికొచ్చే ఔషధం. వాపుల్ని కరిగించే శక్తి ఉంది. మొత్తం జీర్ణాశయ వ్యవస్థని బల సంపన్నం చేస్తుంది. లివరు, స్ప్లీను లాంటి మృదువైన అవయవాలలో కలిగే వ్యాధుల్ని నివారిస్తుంది. రక్త పుష్టి ఇస్తుంది. తీసుకున్న ఆహారంలో పోషకాలు వంటబట్టేలా చేస్తుంది. వేసవిలోనే కాదు, అన్ని కాలాల్లో తీసుకోదగిన ఔషధం మజ్జిగ. నెయ్యి, నూనెలతో కూడిన ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నప్పుడు మజ్జిగ తాగితే ఆ దోషం పోతుంది. జఠరాగ్నిపెరుగుతుంది. కొందరికి మజ్జిగంటే పడదు. దాని వాసన సరిపడకపోవటం ఒక కారణం. ఇంకొందరికి మజ్జిగ తాగితే జలుబు చేస్తుందని భయం. మరికొందరికి మజ్జిగ అరగదనీ, త్రేన్పులు వస్తాయని అనుమానం. మజ్జిగలో నీళ్లు తప్ప ఏమీ లేవనే అభిప్రాయం కూడా కొందరిలో ఉంది. ఇవన్నీ మజ్జిగ ఉపయోగాలు తెలియక పెంచుకున్న అపోహలు.

ఒక గ్లాసు పెరుగుని చిలికి మూడు నుండి ఎనిమిది గ్లాసుల నీళ్లు కలిపి ఒక పూటంతా ఉంచాలి. ఆ పెరుగులో ఉన్న ఉపయోగపడే బాక్టీరియా ఆ నీళ్ల నిండా పెరుగుతాయి. ఈ ఉపయోగపడే బాక్టీరియా కోసమే మజ్జిగ. దీన్ని ప్రోబయాటిక్ ఔషధంగా చెబుతారు. జీర్ణశక్తి బలంగా ఉండాలంటే ఈ ప్రోబయాటిక్ కావాలి. అందుకు మజ్జిగే మంచి ఉపాయం. పాల కన్నా పెరుగు మంచిది. పెరుగు కన్నా చిలికిన మజ్జిగ తాగేవారి శరీరానికి వృద్ధాప్యం వచ్చినా పేగులకు రాదు. మెరుగైన ఆరోగ్యం కోసం ఆస్పత్రులకు వెళ్లి వేలకు వేలు తగలబెట్టాల్సిన అవసరం లేదు. మన నిత్యం వంట గదిలో వాడే వాటినే సరిగ్గా ఉపయోగించుకుంటే చాలు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి. అయితే చాలా మంది వాటిని ఉపయోగించుకోవడం ఎలాగో తెలియక.. జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడి తమ ఆరోగ్యాన్ని చేజేతులా పాడు చేసుకుంటున్నారు. ఇక మన వంటింటిలో వాడే చాలా ఆహార పదార్ధాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. వాటిలో మనకి నచ్చే శీతల పానీయం కూడా ఉంది.. అదే మజ్జిగ.

మజ్జిగ అంటే పూర్ణచంద్రుడిలా, మల్లెపువ్వులా, శంఖంలా తెల్లగా ఉండాలి. బాగా చిలికితే తేలికగా అరుగుతాయి. ఫ్రిడ్జ్‌లో ఉంచిన మజ్జిగైతే దాని చల్లదనం పోయేదాకా బయటే ఉంచి తీసుకుంటే జలుబు చెయ్యదు. ఈ పెద్ద గ్లాసు మజ్జిగలో అరచెంచా నెయ్యి కలిపి, తగినంత సైంధవ లవణం, చిటికెడు ఇంగువ చేర్చి తాగితే అన్ని వ్యాధుల మీదా ఔషధంగా పని చేస్తుంది. అన్నంలో కూడా తినవచ్చు. పెరుగుని చిలికి, దానికి మూడు నుంచి ఎనిమిది రెట్లు నీళ్లు పోసి, రాత్రంతా ఫ్రిడ్జ్‌లో కాకుండా బయటే ఉంచాలి. ఉదయాన్నే అందులో సైంధవ లవణం, జీలకర్ర, కాల్చిన శొంఠి దంచి, ఆ పొడి తగుపాళ్లలో కలిపి రోజూ తాగితే వాతం, పైత్యం, కఫ దోషాలు పోతాయి. కడుపులో నొప్పి, ఉబ్బరం, గ్యాసు, మంట తగ్గుతాయి. మొలల వ్యాధి కూడా తగ్గుతుంది. అజీర్తి పోతుంది. షుగరు, బీపీ, స్థూలకాయం, కీళ్లవాతం, చర్మ వ్యాధులు. సైనసైటిస్, మైగ్రేన్ తలనొప్పికి మంచి ఔషధం. ఈ అద్భుత పానీయం ప్రోబయోటిక్ గుణాలతో నిండి ఉంది, పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి మీ పేగు ఆరోగ్యాన్ని ఉన్నత స్థితిలో ఉంచుతుంది. ఎందుకంటే ఇంకా ఇది పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్‌లకు మంచి మూలం, మీ శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడంలో ఇది సహాయపడుతుంది. ఇంకా మజ్జిగలో కాల్షియం, పొటాషియం, విటమిన్ బి,12, ప్రోటీన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉండే లాక్టిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

శొంఠి, మిరియాలు, ఉప్పు, జీలకర్ర, కమలాపండు పైన తొక్కలను తగు పాళ్లలో తీసుకొని, దంచి, ఆ పొడిని చిలికిన మజ్జిగలో కలపాలి. ఇంగువ పొంగించిన నెయ్యితో తిరగమోత పెడితే ఆ మజ్జిగని 'గౌరీ తక్రం' అంటారు. దీన్ని పార్వతీదేవి శివుడి కోసం తయారు చేసిందన్నాడు క్షేమశర్మ. ఇది ఆకలిని పుట్టిస్తుంది. తీసుకున్న ఆహారం తేలికగా జీర్ణం అవుతుంది. సమస్త వ్యాధుల్లోనూ ఔషధం. దీని రుచి 'దివ్యం' అన్నాడు. పులిసిన మజ్జిగలో ఎనిమిది రెట్లు నీళ్లు కలిపి, ఔషధంగా మలుచుకోవచ్చు. వాత వ్యాధుల్లో సైంధవ లవణం (పింక్ సాల్ట్), పైత్య వ్యాధుల్లో చక్కెర, కఫ వ్యాధుల్లో శొంఠి, పిప్పలి, మిరియాల పొడి కలిపి తాగాలన్నాడు.

'మంది ఎక్కువైతే మజ్జిగ పలుచన' అనే సామెత వినే ఉంటాం. సామెత గురించి తెలియదు కానీ పలుచటి మజ్జిగతో మాత్రం చాలా లాభాలున్నాయి. ముఖ్యంగా ఎండాకాలంలో శరీరానికి మజ్జిగ చాలా అవసరం. ఈ పానీయం బాడీకి చేసే మేలు అంతా ఇంతా కాదు. కూల్ డ్రింక్స్ కంటే సహజ ఆహారం మజ్జిగ ఆరోగ్యానికి ఎంతో మేలు. వేసవిలో చల్ల చల్లగా తాగితే మనకు అనేక లాభాలు కలుగుతాయి. వేసవిలో చల్ల చల్లగా మజ్జిగను తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండకు వెళ్లి వచ్చే వారు ఇంటికి చేరుకోగానే చల్లని మజ్జిగలో నిమ్మకాయ పిండుకుని తాగితే ఎండ దెబ్బ బారిన పడకుండా ఉంటారు. వేసవి తాపం తీరుతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీరంలో ద్రవాలు సమతూకంలో ఉంటాయి. మజ్జిగను తాగడం వల్ల శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మజ్జిగలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. అందువల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. కాల్షియం లోపం ఉన్నవారు మజ్జిగను తీసుకోవడం వల్ల శరీరానికి కాల్షియం అందుతుంది. తద్వారా ఎముకలు, దంతాలు దృఢంగా మారుతాయి. మజ్జిగను తాగడం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు పోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ తగ్గుతాయి. అలాగే చర్మం కాంతివంతంగా మారుతుంది. మజ్జిగ అన్నంలో మామిడి పండ్లను కలిపి తినడం వల్ల విటమిన్ ఏ, డి శరీరానికి అధిక మోతాదులో అందుతాయి. ఆరోగ్యకరమైన ప్రేగులు బలమైన రోగనిరోధక శక్తికి పునాది. మజ్జిగ ఆరోగ్యకరమైన పేగులకు అవసరమయ్యే పోషణ అందిస్తుంది. ఇది జీర్ణక్రియ నుంచి రోగనిరోధక శక్తి వరకు అన్నింటిని సెట్ చేస్తుంది. పెద్దపేగుల్లో అసాధారణ కదలికల వల్ల మల విసర్జనలో తీవ్ర ఇబ్బందులు కలుగజేసే ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ వ్యాధి నివారణలో మజ్జిగ సహాయపడుతుంది. అందులోని యాసిడ్ కారణంగా మీ పొట్టను క్లియర్ చేస్తుంది. దీనిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ వంటి జీర్ణ రుగ్మతలను తగ్గించవచ్చు. పలచని మజ్జిగలో నిమ్మ రసం, ఉప్పు కలిపి పిల్లలు, పెద్దలు అందరు తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది. మజ్జిగ మన జీర్ణవ్యవస్థకు ఒక వరం. మజ్జిగలో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా, లాక్టిక్ యాసిడ్ జీర్ణక్రియను, జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది నిన్నటి మజ్జిగ మిగిలిపోతే ఒక వస్త్రంలో పోసి, మూటగట్టి, వడగట్టండి. సైంధవ లవణం, ధనియాలు, జీలకర్ర, మిరియాలు, పిప్పళ్లు, శొంఠి, ఇంగువ, ఆవాలు, మెంతులు దంచి, ఆ పొడిని తగినంత కలిపిన మజ్జిగని 'అచ్చిక' అంటారు. ఇది అన్ని దోషాల మీదా పని చేస్తుంది. ముఖ్యంగా అజీర్తిని పోగొడుతుంది. భోజనం చేసిన తరువాత పైన చెప్పిన పద్ధతుల్లో ఏదైనా మజ్జిగని ఎంచుకుని, రోజూ తాగుతుంటే భుక్తాయాసం కలగదు. తీసుకున్న ఆహారం తేలికగా అరుగుతుంది. అన్నంలో విష దోషాలు పోతాయి. చర్మానికి మంచి కాంతి వస్తుంది. స్థూలకాయం తగ్గుతుంది. నరాలకు ఉత్తేజం కలుగుతుంది. షుగరు రోగులు ఈ మజ్జిగని తాగితే షుగరు త్వరగా అదుపులోకి వస్తుంది.

**సేకరణ: సీనియర్ జర్నలిస్ట్ , పొన్నె కంటి శ్రీనివాసాచారి**

# హైదరాబాద్‌లో ఎకో టౌన్!

తామే నిబద్ధతతో పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు కలిసి పనిచేయనుండడంపై ఆనందం వ్యక్తం చేశారు. 'రెండు నగరాలు, సమాజాల మధ్య వారధి నిర్మించడానికి మనం చేతులు కలిపాం. ఇది భవిష్యత్తు తరాలకు ప్రయోజనకరం. స్వచ్ఛత, పచ్చదనం, సుస్థిరత, సర్క్యులర్ ఎకనామీ మన ఉమ్మడి లక్ష్యాలు. చిత్తశుద్ధితో చేసే ఆవిష్కరణలతో ఏం సాధించగలమో మీ పర్యావరణహిత నగరం చూస్తే అర్థం అవుతోంది. హైదరాబాద్ నగరంలో సున్నా స్థాయి కర్బన ఉద్గారాల (నెట్ జీరో)తో ఫ్యూచర్ సిటీని ఇదే తరహాలో నిర్మించాలని కోరుకుంటున్నా..'అని సీఎం తెలిపారు. గ్రీన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు. మెట్రో రైలు, ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

**విమాన సేవలు ప్రారంభించాలి**

హైదరాబాద్-కిటాక్యుషు నగరాల మధ్య నేరుగా విమాన సేవలను ప్రారంభించాలని అక్కడి మేయర్ చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. జపనీస్ భాష పాఠశాలను హైదారాబద్‌లో స్థాపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నైపుణ్యం కలిగిన యువతను తమకు అందించాలని, అక్కడి మేయర్ కోరడంతో సీఎం ఈ మేరకు సూచన చేశారు. మా వద్ద నైపుణ్యం కలిగిన వారు ఉన్నారు. వారికి జపనీస్ భాష నేర్పిస్తే మీ అవసరాలు తీరుతాయి..'అని చెప్పారు. రెండు పక్షాల మధ్య జరిగిన ఒప్పందాలను నిర్దిష్ట గడువుల్లోగా అమలు చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై నిరంతరం చర్చించాలని, సంప్రదింపులతో పురోగతి సాధించాలని నిర్ణయం తీసుకున్నారు.

**కలిసి పనిచేస్తాం: కిటాక్యుషు మేయర్**

రేవంత్ బృందం అంతకుముందు ఓసిన్%-%ఓసాకా ప్రాంతం నుంచి కిటాక్యుషు నగరానికి బుల్లెట్ ట్రైన్‌లో చేరుకుంది. చారిత్రాత్మక కోకుర క్యాజిల్ వద్ద నగర మేయర్ కజ్‌యా టేకుచి వారికి సాంప్రదాయ స్వాగతం పలికారు. సమురాయ్ ఖడ్గ వీరులు, టైకో డ్రమ్ బృందాల సభ్యులు ఆటపాటలతో అలరించారు. ఒకప్పుడు ప్రపంచంలోని అత్యంత కాలుష్యకారక నగరాల్లో ఒకటిగా కిటాక్యుషు ఉంది. అదే ఇప్పుడు అత్యంత స్వచ్ఛమైన నగరాల్లో ఒకటిగా ఉంది. ఈ అంశాన్ని మేయర్ టేకుచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కిటాక్యుషు ప్రభుత్వం ..తెలంగాణ, హైదరాబాద్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. కాగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు వివరించారు. కిటాక్యుషు నగరంలో ఒకప్పుడు అత్యంత కలుషితమైన మురాసకి నదిని అత్యంత స్వచ్ఛమైన నదిగా పునరుద్ధరించారు. దీని అధ్యయనంలో భాగంగా సీఎం బృందం ఓ మ్యూజియాన్ని సందర్శించింది. నడక ద్వారా నదీ తీరాన్ని పరిశీలించింది.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి



మేడ్చల్ జిల్లా: కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. రాంపల్లి దాయరలో క్రికెట్ ఆడుతూ క్రికెట్ గ్రౌండ్‌లోనే ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. క్రికెట్ ఆడుతూ గ్రౌండ్‌లోనే కుప్పకూలిపోయాడు. మృతుడిని ఓల్డ్ బోయినపల్లి చెందిన ప్రణీత్(32)గా గుర్తించారు. మృతుడి కుటుంబంలో విషాదం నెలకొంది. గత వారం రోజుల క్రితం కూడా రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ప్రశాంత్‌కు శనివారం ఫిట్స్ రావడంతో అంబులెన్స్‌లో సిరిసిల్లలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న ప్రశాంత్ గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఇటీవలే కొన్నిరోజుల క్రితం...గుజరాత్‌లో ఓ ఎనిమిదేళ్ల బాలిక తరగతి గది కారిడార్‌లో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో విగతజీవిలా కిందకు వాలిపోవడం స్కూల్ సీసీటీవీలో రికార్డయింది. కాగా, ఈ మధ్యకాలంలో గుండెపోటుతో హఠాత్ మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నా%-%పెద్దా, పురుషులు%-%మహిళలు, ధనవంతుడు%-%పేదవాడు అనే తారతమ్యాలు, వయసు తేడాలు లేకుండా ఏడెనిమిదేళ్ల లోపు చిన్న పిల్లలు మొదలు 18%-%25 ఏళ్ల మధ్య యువజనులు, శారీరకంగా ధృడంగా ఉండే రాజకీయవేత్తలు, కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, అప్పటిదాకా ఎలాంటి గుండెజబ్బు ఆనవాళ్లు లేనివారు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్, కార్డియక్ ఫెయిల్యూర్లతో నేలకొరుగుతున్నారు.



# CMRF చెక్కుల పంపిణీ

మన మహ్మదాపూర్ గ్రామానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి లబ్ధిధారు లకు చెక్కులపంపిణీ చిన్న పాగా పార్వతమ్మ w/o కురుమయ్య 42,500 రుపాయలు, బాధిత కుటుంబాలకు వారికి వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన చెక్కులను వనపర్తి జిల్లా గ్రంథాలయల సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు,మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు కలిసి మంజూరైన చెక్కులనులబ్ధిదారులకు అందజేశారు. మంజూరు చేయించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు గౌ”శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ”శ్రీ రేవంత్ రెడ్డి గారికి, మరియు,గ్రామ నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు మరియు మాజీ సర్పంచ్ కృష్ణయ్య సాగర్ గారు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొబ్బూరి రమేష్, లంకల రాజు,శ్యామ్ గౌడ్, హేమవర్ధన్, కురుమయ్య,ఆషన్న,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది: సీఎం చంద్రబాబు

మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం... మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పుతెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్ధ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు” అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

మేడ్చల్ జిల్లా: కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. రాంపల్లి దాయరలో క్రికెట్ ఆడుతూ క్రికెట్ గ్రౌండ్‌లోనే ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. క్రికెట్ ఆడుతూ గ్రౌండ్‌లోనే కుప్పకూలిపోయాడు. మృతుడిని ఓల్డ్ బోయినపల్లి చెందిన ప్రణీత్(32)గా గుర్తించారు. మృతుడి కుటుంబంలో విషాదం నెలకొంది. గత వారం రోజుల క్రితం కూడా రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ప్రశాంత్‌కు శనివారం ఫిట్స్ రావడంతో అంబులెన్స్‌లో సిరిసిల్లలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న ప్రశాంత్ గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఇటీవలే కొన్నిరోజుల క్రితం...గుజరాత్‌లో ఓ ఎనిమిదేళ్ల బాలిక తరగతి గది కారిడార్‌లో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో విగతజీవిలా కిందకు వాలిపోవడం స్కూల్ సీసీటీవీలో రికార్డయింది. కాగా, ఈ మధ్యకాలంలో గుండెపోటుతో హఠాత్ మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నా%-%పెద్దా, పురుషులు%-%మహిళలు, ధనవంతుడు%-%పేదవాడు అనే తారతమ్యాలు, వయసు తేడాలు లేకుండా ఏడెనిమిదేళ్ల లోపు చిన్న పిల్లలు మొదలు 18%-%25 ఏళ్ల మధ్య యువజనులు, శారీరకంగా ధృడంగా ఉండే రాజకీయవేత్తలు, కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, అప్పటిదాకా ఎలాంటి గుండెజబ్బు ఆనవాళ్లు లేనివారు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్, కార్డియక్ ఫెయిల్యూర్లతో నేలకొరుగుతున్నారు.

# టీజీఎస్ ఆర్టీసీలో తొలిసారి పూర్తిస్థాయి నియామకాలు

కసరత్తు ప్రారంభించింది. దాదాపు ఐదు వేల ఖాళీల భర్తీకి ప్రతిపాదించింది. కానీ ప్రభుత్వం 3,038 పోస్టులకే అనుమతి ఇచ్చింది. అయితే తాము నియామక పరీక్షలకు రూపొందించుకున్న కేలండర్ ఆధారంగానే ఆర్టీసీలో పోస్టుల భర్తీ కూడా ఉంటుందని ఆయా సంస్థలు ప్రకటించాయి. దీంతో వెంటనే నియామకాలు చేపట్టేందుకు అవకాశం లేకుండా పోయింది. ఇంతలో ఎస్సీ వర్గీకరణ అంశం తెరపైకి రావటంతో, అది తేలిన తర్వాతే నియామకాలుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల ఎస్సీ వర్గీకరణ జరిగి, రోస్టర్ పాయింట్లపై స్పష్టత రావడంతో ఖాళీల భర్తీకి రంగం సిద్ధమైంది. కీలకమైన డ్రైవర్ల ఎంపిక ప్రక్రియ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చూడనుంది. మరో రెండు నెలల్లో ప్రక్రియ మొదలవుతుందని, నాలుగు నెలల్లో కొత్త డ్రైవర్లు అందుబాటులోకి వస్తారని సంస్థ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. జోనల్ పోస్టులు, రీజియన్ పోస్టుల వారీగా ఖాళీలు, రోస్టర్ పాయింట్లను సూచిస్తూ ఆర్టీసీ సంబంధిత బోర్డులకు వివరాలు అందజేయాల్సి ఉంది. బోర్డులు అడగ్గానే వాటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**అప్పటి వరకు ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లతో..**

ప్రస్తుతం ఆర్టీసీలో 1,600 డ్రైవర్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఉన్న డ్రైవర్లపై తీవ్ర పనిభారం పెరిగింది. డబుల్ డ్యూటీలు చేయాల్సి వస్తోంది. దీంతో 1,500 మంది ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లను విధుల్లోకి తీసుకునేందుకు సంస్థ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. మ్యాన్‌పవర్ సప్లయిర్స్ సంస్థల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఎంపిక చేసిన డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్నారు. వీరిని మూడు నెలల పాటు కొనసాగిస్తామని ఒప్పందంలో సంస్థ పేర్కొంది. తాజాగా రెగ్యులర్ డ్రైవర్ల నియామకం వరకు వీరిని కొనసాగించాలని నిర్ణయించింది. ఇలా తాత్కాలిక పద్ధతిలో ఎంపికైన వారు, రెగ్యులర్ నియామకాల కోసం కూడా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. వీరు శిక్షణ పొంది ఉన్నందున, రెగ్యులర్ నియామకాల్లో వీరికి ఆయా బోర్డులు ప్రాధాన్యం ఇచ్చే వీలుందని అధికారులు చెబుతున్నారు.

**త్వరలో భర్తీ ప్రక్రియ**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం వచ్చిన తర్వాత యువత ఉపాధికి పెద్దపీట వేస్తూ 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇప్పుడు తెలంగాణ ఆర్టీసీలో తొలి సారి

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు: భూ దందాలను సహించేది లేదు:

### చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 20: భూభారతి చట్టం 2025 పై జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో రైతులకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు సదస్సుకు ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి అనే భూ పోర్టల్ ను ప్రవేశపెట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్టు , ఎవరి భూమి ఎవరి పైకి పోతుందో తెలువని పరిస్థితి ఉండేదని తద్వారా గ్రామాల్లో గొడవలకు దారి తీస్తే పరిస్థితులు ఏర్పడ్డాయని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పడిన వెంటనే ధరణి భూ పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపేస్తామని, రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చినట్టు ఇచ్చిన హామీ మేరకు ప్రజల సౌకర్యార్థం భూభారతి చట్టాన్ని అందుబాటులోకి తెచ్చినట్టు, అధికారులు న్యాయం వైపు ఉండి ప్రజలకు సేవలు అందించాలని, అక్రమాలను సహించే పరిస్థితి లేదని చట్టం ప్రకారం ఎవరైనా నడుచుకోవాల్సిందేనని అన్నారు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి భూ పోర్టల్ స్థానంలో భూభారతి చట్టం 2025 ను ప్రవేశపెట్టిందని దీనిలో అనేకమైన భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) సభావాత్ మోతిలాల్, మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి గూడూరి శ్రీనివాసరావు, జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల విశ్వంభ ర్ రెడ్డి, చల్లా సత్యనారాయణ రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, బల్ల వెంకటేష్, దేగ నగేష్, పాల్గొన్నారు



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 20: జైపూర్ మండలంలోని గ్రామాలకు 21 లబ్ధిదారులకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జైపూర్ రైతు వేదిక వద్ద చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి అందజేశారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని నివాస గృహాలకు 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, గ్యాస్ 500 రూపాయలకు అందజేస్తున్నట్టు, ఫ్రీ బస్ పథకం, యువకుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించినట్టు దీనిలో 4 లక్షల రూపాయల వరకు రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాజాయింట్ కలెక్టర్ సభావాత్ మోతిలాల్, ఆర్డిఓ గూడూరి శ్రీనివాసరావు, తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు పాల్గొన్నారు

## ప్రజలంటే అంత చులకన:

జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 20: జైపూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అయితే భూభారతి సమావేశంలో పాల్గొన్నజిల్లా స్థాయి అధికారి తిరిగి వెళ్లే క్రమంలో వ్యక్తిగత సిబ్బంది ప్రజలను నెట్టివేస్తూ అమర్యాదగా ప్రవర్తించారు, ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే ప్రముఖులు అలాంటిది ప్రజలను అమర్యాదగా చూడడం చాలా బాధా కరమైన విషయం ఇప్పటికైనా ప్రజలను గౌరవించడం నేర్చుకోవాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

### చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

జన సముద్రం న్యూస్ భీమారం ఏప్రిల్ 20: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని , ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, ఆదివారం రోజున పోలంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం బోనస్ ఇస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, పోడేటి రవి, గుండు తిరుపతి, చింతం సృజన్, కొప్పుల నరేష్, బానోత్ విజయ్ , భూక్య లక్ష్మణ్, దాసరి శ్రావణ్, ముంజం శ్రావణ్, అశోక్, కడారి రాజేష్, మహమ్మద్ ఫక్రుద్దీన్, చిలకని కనకయ్య, బోయిరి లక్ష్మణ్ పాల్గొన్నారు

## ఆది వరాహ స్వామి దేవస్థానంలో మొక్కి కొట్టిన కొబ్బరికాయ నీళ్లతో వ్యాపారం

**లీటర్ కు 30 నుండి 100 రూపాయలు..**

**భక్తులు అడిగితే టెండర్ ఉంది బరాబర్ కొబ్బరి నీళ్లు అమ్ముతా ఏం చేస్తావో చేసుకో**

**భక్తులతో గొడవకు దిగిన టెండర్ పొందిన వ్యక్తి మధు**





జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 20 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆదివరహా స్వామి దేవస్థానంలో ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు 3 మహిళలు 4 పురుషులతో కొబ్బరికాయల ముక్కల టెండర్ పొందిన వ్యక్తి మధు గొడవకు దిగారు. వివరాల్లోకి వెళితే ఆదివరాహా స్వామి దేవస్థానంలో దర్శనానికి వచ్చిన పైన తెలిపిన 7 మంది భక్తులు 300 కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను చెల్లించుకోవడానికి వచ్చారు. ఈ క్రమంలో 300 కొబ్బరికాయలు కొట్టేటప్పుడు అందులో సగం 150 కొబ్బరి ముక్కలను మాకు ఇవ్వాలని లెక్క పెట్టి తీసుకోవడంతో అంతేకాకుండా వారు కొట్టే కొబ్బరి కాయల నుండి వచ్చే నీళ్లను కూడా అక్కడ ఏర్పాటు చేసిన బకెట్లలో కొబ్బరికాయ కొట్టిన వెంటనే అందులో పోయిస్తూ ఈ నీళ్లను మీకు ఇవ్వమంటూ ఈ నీళ్లను మేము అమ్ముతామని తెలుపడంతో గొడవ మొదలైంది. కొబ్బరికాయలు కొట్టిన నీళ్లు అమ్మడమేంటి ? అని అడగడంతో టెండర్ పొందిన వ్యక్తి మధు మీరు ఎక్కడన్నా చెప్పుకోండి నాకు టెండర్ ఉంది. నేను బరాబర్ కొబ్బరికాయల నీళ్లు అమ్ముతాను. 25 నిమిషాల వరకు ఈ గొడవ ఇలానే జరిగింది. ఈ సంఘటన కారణంగా అక్కడే ఉన్న భక్తులు కూడా ఆ దేవస్థానంలో జరుగుతున్న పూజా సామాగ్రి వస్తువుల అమ్మకాలలో లీటర్ ఆవు పాలు అంటూ 100 రూపాయలు వసూలు చేస్తున్నారని అవి ఆవు పాలేనా కాదా అనే విషయం కూడా ఎవరికీ తెలియదని ఆరోపణలు చేశారు. ఇక కొబ్బరి కాయ నీళ్ల విషయానికి వస్తే రెగ్యులర్ గా వచ్చే భక్తులకు ఒక లీడర్ కు 30 రూపాయలకు ఇతర జిల్లాలు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఒక లీటర్ కు 100 రూపాయల చొప్పున అమ్ముతున్నారని తెలియడంతో అక్కడికి వచ్చిన భక్తులందరూ ఆశ్చర్యానికి లోన య్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ దేవస్థానంలో లేని విధంగా ఆదివారహ స్వామి దేవాల యంలో కొట్టిన కొబ్బరికాయ నీళ్లను అమ్మడం భక్తుల మనోభావాలను, నమ్మకాలను దెబ్బతీస్తుందని అక్కడికి వచ్చిన భక్తులలో చర్చ మొదలైంది. ఈ కొట్టిన కొబ్బరి నీళ్ళు అమ్మడం పై , కొబ్బరికాయలు ఎన్ని కొట్టామో అన్ని సగం ముక్కలను ఇవ్వాలని చెప్పడంపై , ఆదివరాహ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి , ఆలయ చైర్మన్ ఏం చేస్తారో అని భక్తులు వేచి చూడాల్సి ఉంది.

## శ్రీ శ్రీ పోచమ్మ శ్రీ శ్రీ ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

**-ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీమంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.20)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీలో మున్సిపల్ ఆఫీస్ పక్కన నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ పోచమ్మ,శ్రీ శ్రీ ఎల్లమ్మ (రేణుకా దేవి) ఆలయ మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీమంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.వేద పండితులు హరీష్ రావు,మల్లారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఘట్కేసర్ నుండి పోచారం వరకు భారీ కాన్వాయ్ తో వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి,పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,వైస్ చైర్మన్ రెడ్యా నాయక్,మాజీ కౌన్సిలర్లు బద్దం మమత జగన్మోహన్ రెడ్డి,మెట్టు బాల్ రెడ్డి,బెజ్జంకి హరి ప్రసాద్,మల్లారెడ్డి,హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి,పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,ఘట్కేసర్ మండల్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పీటిసి మంద సంజీవరెడ్డి,ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి,సామల సందీప్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ,నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,రేసు లక్ష్మారెడ్డి,చందుపట్ల ధర్మారెడ్డి,కొమ్ము ప్రశాంత్,బద్దం జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు,ఉమ్మడి ఘట్కేసర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనారు.

## ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20 మహబూబాబాద్ పట్టణ పరిధిలో తెలుగు దేశంపార్టీజాతీయఅధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా ఈ మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్,మహబూబాబాద్ ఆద్వర్యంలో ఉదయం నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆభగ వంతున్ని ప్రార్థిస్తూ రామాలయంలో మెదట ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం బైపాస్ లో ఉన చర్చిలో ప్రత్యేకప్రార్థనలు చెసి, ఈదులపూసపల్లి దుర్గా లో ప్రత్యేక పూజలు నిర్వ హించటం జరిగింది. తర్వాత పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో బాబు జన్మదినోత్సవ సంద ర్భంగా నాయకులతో కలసి కేక్ కట్ చేసి బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు .అనంతరం మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చెసారు .ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కోరకు నిరంతరం శ్రమించె నాయకుడని కొనియాడారు.రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడ బాబు సారథ్యంలో తెలుగుదేశం అధికారం చేపట్టతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సుతారపువెంకటనారాయణ టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి, పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు పిట్టల రాము,గండుసత్యనారాయణ ,పార్లమెంటు మాజీ ప్రధాన కార్యదర్శి రంజిత్, పట్టణ అధ్యక్షులు బోమ్మ వెంకటేశ్వర్లు , కోండపల్లి రామచంద్రమ్మ మాజీ ఎంపీటీసీ ,హరికిషన్ మహ.బాద్ మండల పార్టీ అధ్యక్షులు,టీఎన్ఎస్ ఎఫ్ మాజీ పార్లమెంట్ అధ్యక్షులు ఇర్గు రవి నాయకులు రామోహన్ రెడ్డి , కట్ల వెంకన్న ,దోంతు నరేశ్ బాలు నాయక్ , కిషన్ బావుసింగ్ ,తోకల రమ తోకల శ్రీను,సునీత పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన యువ నాయకులు చామల భానుచందర్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.20)

జనసముద్రం న్యూస్ మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ మరియు చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటకొండూర్ ప్రీమియమ్ లిగ్ 2025 క్రికెట్ ను ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది సామా రాజేందర్ రెడ్డి,చామల భానుచందర్ రెడ్డి,చామల ఉదయ్ చందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం డి,చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్స్ పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉద్దేశ్యంతో మరియు శారీరకంగా,మానసికంగా ఉండేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు.20 నుంచి 27 తేదీ వరకు ఆటలు కొనసాగు తాయని,22 టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని తెలిపారు.స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని అన్నారు.గెలుపు ఓటములు సహజమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి,కర్రె ప్రవీణ్,గోగికార్ సంపత్,బచ్చ ప్రదీప్,షీలా మహేష్,బీమార్జున్,బాల్డా మనోజ్,బొజ్జ అవినాశ్,క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి సరుకులు అందజేసిన గాయపాక భాస్కర్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.20)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో దురదృష్టవశాత్తు జవాజి సత్తయ్య ధర్మపత్ని జవాజి హంసమ్మ స్వర్గస్తులైనారు.కావున వారి కుటుంబానికి కీర్తిశేషులు గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పాల భాస్కర్ గాయపాక బియ్యము మరియు పెరుగు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బూరుగుపల్లి సద్గుణ,యాకరి స్వామి,నకిర్త శ్రీను,జవాజి రాజు,సురువు భాస్కర్,చింతల సురేందర్,టంగుటూరి గణేష్,జవాజి సుధాకర్,అరిగే లింగం,శ్రీరామ భాస్కర్ మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.20) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన పంజాల లావణ్య - శీనివాస్ గౌడ్ ల ప్రధమ పుత్రిక స్వాతి ప్రియ - శరత్ గౌడ్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,వెల్డ్ ఫ్యూజ్ కంపెనీ మేనేజర్ శ్రీనివాసరావు,నాయకులు ఎరుకల కృష్ణమూర్తి గౌడ్,కనకపోయిన రాజ మల్లేష్,చీరఐలయ్య,చిన్నగళ్ల అశోక్,గాండ్లబాలరాజు,బిఆర్ఎస్వి నియోజవర్గం ఉపాధ్యక్షుడు ఎండి.మున్నా,బిఆర్ఎస్వి బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాలు లో భాగంగా ముగింపు కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20 మహబూబాబాద్ అగ్నిమాపక కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పమార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఐఐటి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడం అగ్ని ప్రమాదాలు జరిగితే ఏ విధంగా నివారణ చర్యలు చేపట్టాలనే దానిపై విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది ఈ కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులందరికీ మహబూబాబాద్ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పెన్నులు, ఫ్యాడు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమతంగా ఉండాలని ఇంట్లో గ్యాస్ రెగ్యులేటర్ బంద్ చేసి ఉండాని సిబ్బంది తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అగ్ని మాపక కేంద్ర ఇన్చార్జి ఎన్ వీరేశం బి. కృష్ణ లీడింగ్ ఫైల్ మాన్ రవీందర్ లీడింగ్ ఫైర్ మాన్ రమేష్ గోపి ఎండి షఫీ జీవన్ వెంకన్న రాజు మరియు పమర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఐఐటి డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ పాల్గొనడం జరిగింది





## ఉప్పలపాడు ప్రాథమిక వైద్యశాల ను పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, వెల్దుర్తి మండలం.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల ప్రాథమిక వైద్యశాల ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం పరిశీలించారు. హాస్పిటల్ ప్రాంగణం అంతా కలియతిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతభవనాల స్థానం లో కొత్త భవనాలు నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తులసి వనంలో గంజాయి మొక్కలను కూకటి వేళ్ళతో పెకిలించాలి

### ఐద్వా రాష్ట్ర జాత సభలో ఐద్వా జాతీయ నాయకురాలు జ్యోతి






యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.20)జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ సాయుధ పోరాటం నడిపి నిజాం రజాకార్ ల,దొరల తరిమిన గడ్డపై తులసి వనంలో గంజాయి మొక్కల లాగా మతోన్మాద పార్టీలు పాగా వేయడంకోసం ప్రయత్నిస్తున్నాయని, మతోన్మాద పార్టీలను కూకటివేళ్లతో పెకిలించివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) జాతీయ నాయకురాలు జ్యోతి మహిళకు,ప్రజలకు పిలుపునిచ్చారు.మహిళా హక్కుల పరిరక్షణ కోరుతూ ఐద్వా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రిన్స్ చౌరస్తాలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జ్యోతి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు,హింస పెరిగిందని బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రం నడి బజారులో భారత మతాలను నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్ దేశం సిగ్గుతో తలదించుకుందని గుర్తుచేశారు.నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సమాచారం ప్రకారం రోజు 86 మంది మహిళలపై అఘాయత్యాలు జరుగుతున్నాయని,దేశంలో ప్రతి 17 నిమిషాలకు ఒక భారత మాతపై అఘాయిత్యం జరుగుతున్నదని బిజెపి పాలనకు ఈ ఘటనలే నిదర్శనమన్నారు.రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షులు,బిజెపి నాయకులు బ్రీజ్ భూషణ్ సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ కనీసం అతనిని బిజెపి మోదీ ప్రభుత్వం శిక్షించ లేదని ఇది బిజెపి నిజస్వరూపమని తెలియజేశారు.ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ జ్యోతి,మల్లు లక్ష్మి,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కావాలని మనువాద సిద్ధాంత బిజెపి చెప్తుందని కానీ,నేడు కాలం మారిందని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం మహిళల శ్రమ దోపిడీ కోసం 12 గంటలు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకొచ్చారని దీనికి వ్యతిరేకంగా మహిళలు హక్కుల కోసం ఎనిమిది గంటల పని కోసం సావిత్రి బాయిపూలే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత,జిల్లా అధ్యక్షురాలు రామేశ్వరి,జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి లు పాల్గొనగా ఐద్వా జాతాకు సంఘీభావంగా వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్,సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,సిఐటియు టౌన్ కార్యదర్శి గంధమల్ల మాతయ్య,యస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు,పియన్ యం జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ,వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు.ఈ సభలో ఐద్వా జిల్లా కమిటి సభ్యులు మాయ రాణి,దొడ్డి అండాలు,ఆవుల కళమ్మ,యండి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాలి

### ఆశ్రమ పాఠశాలలో పోలీసు కానిస్టేబుల్ ల ఇస్తారాజ్యాన్ని అరికట్టాలి

### లేనియెడల జిల్లా డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం

### బోడ రమేష్ నాయక్

### ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు

### మహబూబాబాద్ తేజావత్ వాసు నాయక్

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 20 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో మహబూబాబాద్ జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను 24 గంటల లోపల సస్పెండ్ చేయాలని మహబూబాబాద్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గతంలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం మరియు పిఓ భద్రాచలం గారి దృష్టికి తీసుకువెళ్లిన కూడా హాస్టల్ వార్డెన్ అనిత పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చర్యలు తీసుకోకపోగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్ అనితను రక్షించడానికి ప్రయత్నం చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి, లంచాల మాయలో పడకుండా సదరు వార్డెన్ అనిత పై చర్యలు తీసుకొని 24 గంటల లోపల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వసతి గృహాలలో పోలీసు కానిస్టేబుల్ ల అరాచకాలను అరికట్టి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, సిరోలు మండల అధ్యక్షులు జైల్ సింగ్ నాయక్, మరిపెడ మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ధరావత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ - క్రైస్తవ ఐక్యత ర్యాలీ

### సంఘీభావం తెలిపిన కలశాలలు, విద్యార్థులు





జనసముద్రం న్యూస్,ఆర్టీసీ కాంప్లెక్సు,విశాఖపట్నం,ఏప్రిల్,20

అన్ని మతాల మధ్య శాంతి మరియు ఐక్యతను ప్రచారం చేయడానికి, విశాఖపట్నంలోని వివిధ వర్గాల క్రైస్తవ సంఘాలు "రన్ ఫర్ జీసస్" అనే ఒక భారీ ర్యాలీని నిర్వహించాయి. ఈ సందర్భంగా సంఘీభావం తెలియాచేస్తు సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల యజమాన్యం సిస్టర్లు ఆఫీస్ సూపరింటెండెంట్ - సిస్టర్ మేరీ, వైస్ ప్రిన్సిపాల్ - సిస్టర్ హేమ, సిస్టర్ డైసీ, సెయింట్ జోసెఫ్ అన్నాసీ సిస్టర్లు, కళాశాల వృక్షశాస్త్ర విభాగం హెచ్ఓడి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి, కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాధురి, కొందరు క్రైస్తవ విద్యార్థులు ఈ పరుగులో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో మతపరమైన అసమ్మతి నెలకొన్న నేపథ్యంలో మరియు ఈస్టర్ ఆదివారం జ్ఞాపకార్థం, క్రైస్తవులు శాంతి మరియు మత సామరస్యం యొక్క సందేశాన్ని ప్రకటిస్తూ ఈ భారీ ర్యాలీని చేపట్టారు. కాథలిక్ ఆర్చ్ బిషప్ ఉడుమల బాల శౌరెడ్డి, వివిధ ప్రొటెస్టంట్ క్రైస్తవ వర్గాల బిషప్‌లు, నగరంలోని ప్రముఖ చర్చిల పాస్టర్లు, వేల సంఖ్యాలో వారి చర్చి సభ్యులు మరియు స్వతంత్ర చర్చిల విశ్వాసులు ఈ రన్‌లో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఉదయం 7 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని జీవీఎంసీ కార్యాలయం నుండి ప్రారంభమై సిరిపురం జంక్షన్, ఆంధ్రా యూనివర్సిటీ అవుట్‌గేట్, కోటక్ స్కూల్ మీదుగా బీచ్ రోడ్డు సమీపంలోని వైఎంసీఏ వరకు కొనసాగింది. అందరు బిషప్‌లు మరియు పాస్టర్‌లు యేసుక్రీస్తు ప్రేమను మరియు అన్ని మతాల మధ్య పరస్పర గౌరవం మరియు ఐక్యత అవసరాన్ని ప్రకటించారు. ఎందుకంటే భారతదేశం అనాది కాలం నుండి భిన్న మతాలు, విశ్వాసాలు, సంస్కృతులు కలిగిన దేశం. మన భారత రాజ్యాంగం కులం, లింగం మరియు మతంతో సంబంధం లేకుండా దేశ పౌరులందరికి సమాన హక్కులను కల్పిస్తుందని వాటిలో మత స్వేచ్ఛ ఒకటి అని డాక్టర్ మాణిక్య కుమారి వివరించారు. భారతదేశం వంటి బహుళ సాంస్కృతిక మరియు లౌకిక సమాజంలో మత సహనం కలిగి ఉండటం చాలా ముఖ్యం అని ఆమె అన్నారు. మతం పేరుతో ఇతర మతాల ప్రజలను వేధించడం, వారి ప్రార్థనా స్థలాలను కూల్చివేయడం, మత నాయకులు, పాస్టర్లు లేదా పూజారులను బెదిరించడం మరియు హత్య చేయడం వంటివి నేరమని ఆమె అన్నారు. మెజారిటీ సమాజంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు, మైనారిటీల రక్షణ రాష్ట్ర బాధ్యత అని, ప్రభుత్వం ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మతపరమైన పక్షపాతం వహించకూడదని, ఎందుకంటే పాలించే వ్యక్తులు అన్ని మతాల ప్రజలచే ఎన్నుకోబడతారని ఆమె నొక్కి చెప్పారు. ప్రభుత్వం మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టకుండా పారదర్శకంగా ఉండాలి. ప్రపంచం సైన్స్ అండ్ టెక్నాలజీ, శాస్త్రీయ పరిణామాలు, శాస్త్రీయ ఆవిష్కరణలు మరియు కృత్రిమ మేధస్సు యుగంలో ముందుకు సాగుతున్నప్పుడు, ప్రజలు మరియు సమాజం మతం మరియు దైవిక విశ్వాసాన్ని వ్యక్తిగతమైనవిగా పరిగణించాలి. మీడియా కూడా ఇలాంటి విషయాలలో సానుకూల పాత్ర పోషించాలి. అప్పుడే మనం శాంతి మరియు సామరస్యాన్ని సాధించగలం.



## నందిగం బాబి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సదర్భంగా

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్20ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సదర్భంగా ఏలూరు పార్లిమెంట్ శాసన సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియచేసిన చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్(బాబీ) మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు



## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్20

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం, ప్రగడవరం, గ్రామంలో అన్నఎన్టీఆర్ విగ్రహం వద్ద,నవ్యాంధ్ర సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి.చంద్రశేఖర్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ కనుమత రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## వెల్దుర్తి లో ఘనంగా జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కేక్ ను అందజేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నర్రా గురవారెడ్డి మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతిభా, పలనాడు జూనియర్ కాలేజ్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, మాచర్ల టౌన్, ఏప్రిల్ 20.ఈ సంవత్సరం ప్రకటించిన ఇంటర్మీడియట్ విద్యా సంవత్సర ఫలితాలలో పలనాటి చరిత్రలోనే మొదటిసారిగా అత్యధిక మార్కులు పొందిన మునుపల్లి భానుమతి, తుమ్మెద దుర్గా తిరుమలరావు, జలీల్, సౌమ్య, రేష్మ, విశ్వ చైతన్య, సుహాశ్రీ, నిహిత్ మరికొంత మంది పలనాడు మరియు ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థులను వెల్దుర్తి లోని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారిక నివాసంలో అభినందించడం జరిగింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించి పరీక్షా ఫలితాలలో , ఉత్తమమైన ఫలితాలను సాధించిన యాజమాన్యాన్ని మెచ్చుకున్నారు. విద్యార్థుల తో మాట్లాడుతూ ఇదే విధమైనటువంటి స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా బాగా చదువుకొని, పలనాడుకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అభిలాషించారు. క్రమశిక్షణ కలిగి ఉన్నటువంటి విద్య మాత్రమే ఎవరినైనా ఉన్నతమైన స్థితిలోకి తీసుకొని వెళు తుందని విద్యార్థులకు ఉద్బోధించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, నూతలపాటి శివ భాస్కర్, డైరెక్టర్లు ఆంజనేయ శాస్త్రి , షేక్ మస్తాన్ వలి, కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ , ఆవుల ఆంజనేయులు, కాశి మరియు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.



## షేక్ అరీఫ్ భౌతిక క్షాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

### షేక్ అరీఫ్ మృతి చెందడం చాలా బాధాకరం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20:-

రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలం, అప్పకొండయ్యగారి పల్లి గ్రామం, చింతకుంటవారిపల్లెకు చెందిన షేక్ అరీఫ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఈయన అంత్యక్రియలు ఆదివారం నాడు చిన్నమండెం మండలంలోని మల్లూరు కస్పా నందు జరగగాయి. అరీఫ్ పార్థివదేహానికి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. షేక్ అరీఫ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, ఇలాంటి కార్యకర్త చనిపోవడం పార్టీకి తీరని లోటు అని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆర్య బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి వేటలో ముందుండాలి

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 20. నియోజకవర్గ యువత స్వయం ఉపాధి వేటలో ముందుండాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఆదివారం 8వ వార్డు, రోప్ లైన్ నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి తనయుడు రాజారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ అవర్స్ చాయ్ హౌస్, టిఫిన్ సెంటర్ ను ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు.



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 20 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కోడూరు మండలం, రాఘ వరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోడూరు నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల నుండి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్ , యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి కేక్ కటింగ్ చేయడంతో పాటు మన ప్రియతమ నాయకుడుకి శుభాకాంక్షలు తెలుపుతూ, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి తీసుకున్న ముందడుగులు విశిష్టమైనవి. ఆయన నాయకత్వం మాకందరికీ మార్గదర్శనం. ప్రజల కోసం పనిచేయాలంటే చంద్రబాబు విలువలు అవలంబించడం అత్యవసరం. అని అన్నారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఐటీ రంగానికి మకుటం పెట్టిన నాయకుడు చంద్రబాబు . రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఘనత ఆయనదే. ఆయన చూపిన మార్గం నేటి యువతకి మార్గదర్శకం. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు యువత భవితకు బంగారు బాటలు వేసిన నేత. ప్రగతిశీల ఆలోచనలతోప్రతియువకుడిలో చైతన్యాన్ని తెచ్చిన నాయకుడు. ఆయన ఆశయాలే నేటి యువత పునాది కావాలి.ఈ కార్యక్రమంలోకూటమి నేతలు,మహిళలు ,కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## ఒంటిమిట్టలో ఘనంగా చంద్రబాబు 75 వ జన్మదినోత్సవ వేడుకలు

**చంద్రబాబు ఆశయాలను యువత అనుసరించాలి %-% గజ్జల నరసింహారెడ్డి**

**యువతకు రాజకీయ చైతన్యం అందించిన మార్గదర్శి నేత చంద్రబాబు %-% ఎస్వీ రమణ**

**ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చంద్రబాబు స్థానం %-% బొబ్బిలి రాయుడు**

**అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడు - మీనిగ వెంకటరమణ**

**అన్నదానంతో ప్రారంభమైన వేడుకలు**



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, ఒంటిమిట్ట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు ఒంటిమిట్టలో ఆదివారం ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నేత సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మాట్లాడుతూ, "తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి పునాది వేసిన మహానాయకుడు చంద్రబాబు నాయుడు గారు. ఆయన చూపిన మార్గం ద్వారా రైతు, యువత, మహిళలు అన్ని రంగాల్లో పురోగమించగలిగారు. సమర్థ నాయకత్వం అంటే ఏమిటో చాటి చెప్పారు. అలాంటి నేత పుట్టినరోజును జరుపుకోవడం గర్వకారణం," అని అన్నారు.క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ, "చంద్రబాబు గారు రాజకీయాల్లో మేల్కొలిపిన ప్రభావం వర్ణనాతీతం. ప్రతి యువకుడు ఆయన ఆశయాలను అర్థం చేసుకుని ముందుకు సాగాలి. ఈ వేడుకల్లో భాగస్వామ్యం కావడం నాకు గర్వంగా ఉంది," అన్నారు.మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ, "చంద్రబాబు గారు రాష్ట్రానికి ఐటీ, వ్యవసాయం, పర్యాటకం వంటి రంగాల్లో గణనీయమైన కృషి చేశారు. ప్రజల అభివృద్ధే ఆయన లక్ష్యం. ప్రతి తెలుగువాడి గుండెల్లో ఆయనకు స్థానం ఉంది. ఈ వేడుకలు ఆయన సేవలను మరోసారి గుర్తు చేస్తున్నాయి," అని తెలిపారు.అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడు - మీనిగ వెంకటరమణ చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి పునరుజ్జీవనం పొందిందని మీనిగ వెంకటరమణ అన్నారు. ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విద్యుత్, రహదారుల అభివృద్ధిలో ఆయన పాలన కీలక మలుపు తెచ్చిందని చెప్పారు. చంద్రబాబు దార్శనికతను ప్రస్తావిస్తూ, "ఆయన విజయగాథ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది," అని ఆయన పేర్కొన్నారు.వీరి మాటలకు స్పందనగా కార్యకర్తలు చంద్రబాబు సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులోనూ ఆయన ఆశయాలను నెరవేర్చేలా కార్యకలాపాలు సాగిస్తామని పేర్కొన్నారు.మౌలాలి, చామ సుబ్బారెడ్డి (బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు), ఎం.వి.రమణ, డాక్టర్ శివకుమార్, జి.ఆదినారాయణ, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి, చింతగింజల సుబ్రమణ్యం, పివి రమణ, జయసింహారెడ్డి, నాగరాజా, పత్తి సుబ్బరాయుడు, హుస్సేన్, పీరా, రోశయ్య, మధు, శ్రీనివాసులు, ఐవారయ్య, కత్తి చంద్ర, శివ, జై కృష్ణ ప్రసాదు, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మి రెడ్డి, రామాంజనేయులు, మోదుగుల వెంకటసుబ్బయ్య, రవి స్కూల్ చైర్మన్ రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీనివాసులు, విక్రమ్, రాజా, శివ, చిన్న పుల్లయ్య, ఈశ్వర యాదవ్, మ, బాలకృష్ణ, వినోద్ రెడ్డి, గఫూర్, రవిశంకర్, చెన్నయ్య, పెంచలయ్య, సాంబయ్య, బూత్ కమిటీ కన్వీనర్ నాగరాజా, చిరంజీవి బాబు, సాయి రవి, వెంకటయ్య, చంద్రపాలెం చిన్నారి సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, బోడిచర్ల శ్రీనివాసులు, మల్లికార్జున, శివారెడ్డి, ఇబ్రహీంపట్నం చామ సుబ్బారెడ్డి, శివరాంరెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచాని కి స్ఫూర్తిదాయక నాయకుడు చంద్రబాబు

**కల్లుగీత కార్మిక శాఖ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య.**



జనసముద్రంన్యూస్,ఏప్రిల్20,ఒంటిమిట్ట:ప్రపంచవ్యాప్తంగాస్ఫూర్తిదాయకమైన సేవలందిస్తూ పరిపాలన దక్షకుడుగా ప్రపంచవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరు తెచ్చుకోవడం జరిగిందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య అన్నారు. ఆదివారం ఒంటిమిట్టలో కోదండ రామాలయం వెనుకవైపున చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్య నాయకులందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయని అందుకు చంద్రబాబు దక్షిత కారణమని అన్నారు. సుమారు పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చాయని రాష్ట్రంలో సుమారు 6 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం లిక్కర్ స్కాంపై సిట్ విచార న జరుపు తోందని, ఇందులో భాగంగా రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని నిన్నటి దినం సిట్ అధికారులు ఎనిమిది గంటల పాటు విచారించారని ఇందులో మిథున్ రెడ్డి ప్రమేయం తప్పక బహిర్గతమవుతుందని అన్నారు. కాగా ఒంటిమిట్ట మండలంలో మిథున్ రెడ్డి తొత్తుగా వివరిస్తున్న ఒక వైఎస్సార్సీపీ నాయకుడు ఇంకా తాము అధికారంలో ఉన్నట్టు మాట్లాడుతున్నారని, ఆ నాయకుడు తన స్థాయి నేషనల్ లెవల్లో ఉందని ఊహించుకుంటూ ,రాష్ట్ర స్థాయిలో టిడిపిలో ఉంటున్న నాయకుల కు,స్థాయి లేదంటూ బహిరంగ విమర్శలకు దిగడం సరికాదంటూ వెంకట నరసయ్య పేర్కొన్నారు. అందరి స్థాయిల గురించి మాట్లాడే ఈ వైఎస్సార్సీపీ నాయకుడు ఉద్దిమడుగు ప్రాజెక్టు కింద 12 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని, ఇతని బండారం బహిర్గతం చేస్తామని కచ్చితంగా ఈ నాయకుడు శంకరగిరి మాన్యాలు పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మండలంలో ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ఏర్పడే అన్ని సమస్యల పరిష్కారానికి మండల టిడిపి తరఫున తాము తప్పక అందుబాటులో ఉంటామని వెంకట నరసయ్య అన్నారు. కాగా రాజంపేట నియోజక వర్గం లో అన్ని మండలాల్లోని సర్కిల్ ఇన్స్పెక్టర్లను, ఎస్ఐలను తానే మారుస్తున్నానంటూ ఒక నాయకుడు హెచ్చరికలు చేస్తూ, తాను చెప్పిన పని చేయకపోతే ఒంటిమిట్ట సిఐగా పనిచేసిన కృష్ణంరాజు నాయక్ వలె అర్ధాంతరంగా ట్రాన్స్ఫర్ చేయిస్తాం అంటూ హెచ్చరిక దిగడం సరికాదన్నారు. వైయస్సార్ లో ఉండి ఎన్నికల సమయంలో తెలుగుదేశం మిత్రపక్షంలో చేరిన ఈ నాయకుని మాటలు విని అధికారులు మోసపోవద్దని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఐదు సంవత్సరాలు వైయస్సార్ లో ఉండి ఆఖరి నిమిషంలో ఎన్నికల సమయంలో పార్టీ మారిన ఈ రాజకీయ బ్రోకర్ గురించి ఇప్పటికే పార్టీ యువనేత లోకేష్ కి పార్టీ అధినేత చంద్రబాబు కి చర్యల నిమిత్తం వినతి పత్రాలను సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య రాజంపేట పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి మోదుగుల నరసింహులు, అసెంబ్లీ నియోజవర్గం తెలుగు యువతఅధ్యక్షులు మునగపాటి వెంకటరమణ, రాజుగుడుపల్లి పెన్న పేరూరు ఎంపీటీసీ సభ్యురాళ్ల ప్రతినిధులైన నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, మండల సీనియర్ నాయకులు బివి రమణ, చిన్న కొత్తపల్లి దేశం నాయకుడు కట్టా సుబ్బరాయుడు పాల్కూరు భాస్కర్, నరసన్న గారి పల్లె ఈశ్వరయ్య, మాజీ ఎంపిటిసి మహబూబ్ సుభాన్, గంగ పేరూరు కృష్ణారెడ్డి, మలకాటి పల్లె శ్రీనివాస్ రెడ్డి, ప్రతాపరెడ్డి, ఒంటిమిట్ట దేశం నాయకులు మామిళ్ల రామకృష్ణయ్య, ఉగ్గురారపు వెంకటరమణ పత్తి కృష్ణయ్య, మండల ముస్లిం నాయకులు సయ్యద్ చాంద్బాషా, షేక్ షఫీ, షేక్ ఖాదర్ బాషా, సత్తార్ సాహెబ్, రాచపల్లి నాయకుడు బుజ్జి, కోనరాస పల్లి మాజీ సర్పంచ్ కలమల్ల భాష,సాలా బాద్ సీనియర్ నాయకులు మౌలాలి చౌదయ్య, మండలంలోని అన్ని గ్రామాల నుంచి ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ( భధిరుల ) పాఠశాలలో బస్టాండ్ ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వం చీఫ్ విప్ జీవి, చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్

నవ్యాంధ్ర .తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రధాత, భావితరాలకు మార్గదర్శకుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా ప్రభుత్వం చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జివి. ఆంజనేయులు వినుకొండ మండలం విఠం రాజు పల్లె (భధిరుల) పాఠశాలలో కేక్ కట్ చేసి పిల్లలకు భోజనాలు వడ్డించారు అనంతరం . బస్టాండ్ ఆవరణ వద్ద కేక్ కట్ చేసి భోజనాలు వడ్డించారు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా 2047 విజనరీ తో సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారని, అందుకు రాష్ట్ర ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20

రామాపురం మండలం చిట్లూరు గ్రామం ఫక్కీరుపల్లె కు చెందిన జనాబ్ షేక్ రసూల్ కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ శివ శంకర్,వైఎస్ఆర్ సిపి నాయకులు వెంకట్రామిరెడ్డి, చిన్ననరసింహులు, షబ్బీర్,ఖాదర్ వలీ,మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు

### -పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20 ( పామిడి)

పామిడి పట్టణం నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నాయకుల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా కూటమి నాయకులు కేక్ ను కట్ చేసి చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ,మండలం కూటమి నాయకులు,కార్యకర్తలు బొల్లు శ్రీనివాస్ రెడ్డి, జింకల సంజీవ, ముసల రెడ్డి, బొమ్మ మోహన్, గౌస్ పిరా, శీన, శ్రీరాములు,కరూర్ శివ, తిమ్మప్ప, శివఅభిరామ్ పురుషోత్తం, బిజెపి లక్ష్మీదేవి అంజి నాయక్, జనసేన పార్టీ వడ్డే రాము ,నక్కల రామాంజనేయులు,జమీర్ రోషన్, తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర శ్రామీకుడు చంద్రబాబు. విజయపురి సౌత్ లో ఘనంగా జన్మదిన వేడుకలు

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 20.

ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాటుపడుతున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల రూరల్ మండలం, విజయపురి సౌత్ లో చంద్రబాబు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అట్టహాసం జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి హాజరై, కార్యకర్తలతో కలిసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేసి , శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. గత 15 సంవత్సరాలుగా ఎన్నడూ చూడని అభివృద్ధిని నేడు నియో జకవర్గ ప్రజలు చూస్తున్నారని ఆయన వివరించారు. విజయపూరి సౌత్ ను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి.., ఆధునీకరిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు పరిపాలన దక్షుడని,అందుకే మాచర్లకు పెద్దఎత్తున నిధులు కేటాయించి.., అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న టీడీపీ కార్యకర్తలకు అల్పాహారం అందించారు. ఈ వేడుకల్లో మాచర్ల రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సిఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి బ్రెడ్స్,. పండ్లు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, మాచర్ల.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా మాచర్ల పట్టణంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు బ్రెడ్స్, పండ్లు అందజేయటం జరిగింది. అలాగే మాచర్ల పట్టణ%శీ% లోని వేంకటేశ్వర హాల్ సెంటర్ వద్ద ఎంతో ఘనంగా కేక్ కటింగ్ లో మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోపాటు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహరావు,యేనుముల కేశవ రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు, మున్నా రాంబాబు,మాచర్ల నియోజక వర్గ ఏస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్ ,టీడీపీ సీనియర్ నాయకులు కజ్జ%శీ% సైదయ్య ,కంభంపాటి అనీల్ కుమార్,జనసేన నాయకులు కొమెర లాల్ కృష్ణ,మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి,షేక్ అన్వర్,షేక్ జాని,మంజుల వెంకటేశ్వర్లు,మంజుల అంజి, కొమెర శ్రీను ,ఉప్పుతొళ్ళ దుర్గారావు ,బత్తుల కుమార్ ,కొమర సాంబ,బత్తుల లక్ష్మీ నారాయణ, వేముల బాలస్వామి,బత్తుల దుర్గారావు, కొమర లక్ష్మీ,పచ్చిపాల అనురాధ, మంజుల సునీత ,వేముల మంగమ్మ ,కంభంపాటి ఆశిర్వాధమ్మ అందరు కలసి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు






రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20 ఆదివారం మధ్యాహ్నం అజయ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన రాయచోటి మండలం గొర్లముదివేడు వాస్తవ్యులు షేక్ మహమ్మద్ బాషా గారి కుమార్తె నూర్-ఏ-చష్మిని వెడ్స్ షేక్ ఖలీల్ బాషా ల నిఖా వేడుకలో మరియురాయచోటి పట్టణం పిసిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన రాయచోటి పట్టణం పాతరాయచోటి వాస్తవ్యులు వాకా నాగేశ్వరావు కుమార్తె వర్షని - ప్రేమ్ కుమార్ వివాహ నిక్షితార్ధం వేడుకలో మరియు రాజధాని కల్యాణ మండపంలో జరిగిన సుండుపల్లి వాస్తవ్యులు మేకల ఖాదరాబాషా కుమార్తె హుమేరా వెడ్స్ సయ్యద్ ఫుజైల్ అహమ్మద్( రాయచోటి పట్టణం రాజధాని గ్రూప్ సయ్యద్ మదార్ సాహెబ్ కుమారుడు) నిఖా వేడుకల్లో మరియురాయచోటి పట్టణం ఎస్సార్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజు జరిగిన రాయచోటి పట్టణం బేతల్ కాలని వాస్తవ్యులు మదీనా ట్రాన్స్ పోర్ట్ లారీ ఓనర్ జనాబ్ హమీద్ కుమార్తె నూర్ - ఏ- కల్బ్ వెడ్స్సయ్యద్ సుహైల్ నిఖా వేడుకల్లో మరియుఆదివారం మధ్యాహ్నం రాయచోటినియోజకవర్గం గాలివీడు టూ అరవీడు రోడ్డులో గల శ్రీనాథ్ ఫంక్షన్ హాల్లో జరిగిన గాలివీడు టౌన్ పక్కిరెడ్డిగారిపల్లె వాస్తవ్యులు జనాబ్ షేక్ ఖాదర్ బాషా కుమార్తె నూర్-ఏ-ఐన్ వెడ్స్ షేక్ బాబా ఫకృద్దీన్ ల నిఖా వేడుకల్లో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**ఆంధ్రప్రదేశ్ రాష్టానికి దారి చూపే దార్శానికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**విజనరీ నేత నేతృత్వంలో రాష్టం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతుంది**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 19:-గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని,విజనరీ నేత నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతుందన్నారు.(ఏప్రిల్-20) వ తేదీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంద న్నారు.ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయి.అవి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయ న్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారన్నారు. అపార పరిపాలనా అనుభవం, దార్శనికత ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గతంలో ఎవరు ఎప్పుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

## విజనరీ నేత చంద్రబాబు నాయుడు పాలన ప్రతి ఒక్కరికి ఆదర్శం

**రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**సీఎం జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**టిడిపి నాయకుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**






రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20:-విజనరీ గల నేత నారాచంద్రబాబు నాయుడు పాలన ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టిడిపి నాయకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి గారి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు, సీఎం జన్మదినం సందర్భంగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లు, పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో ఎంతో వెనుకబడి ఉన్న రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రభుత్వం ఏర్పడిన కేవలం 9 నెలల కాలంలోనే ఎంతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇలాంటి ముఖ్యమంత్రి పదకాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో అన్నమయ్య నూతన జిల్లాలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం ప్రతి ఒక్కరూ ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రాయచోటి చుట్టుపక్కల 12 మండలాల లోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అతి త్వరలో కిటికీలు కేర్ యూనిట్ నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెంచి అన్ని వసతులతో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.



## వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి కదిరిప్ప ఆధ్వర్యంలో

### కదిరి రూరల్ ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం లోకి చేరిక

కదిరి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 20:-

వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి కదిరిప్ప ఆధ్వర్యంలో ఆదివారం కదిరి రూరల్ ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం లోకి చేరారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కదిరప్ప ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి కూలీల పైన,ప్రజా సమస్యల పైనవ్యవసాయ కార్మిక సంఘం నిత్యం పోరాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కమిటీలు ఏర్పాటు చేసుకొని వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు రామాంజనేయులు,విమల భాయ్,టెంకాయలు మనోహర్, సిపిఐ నాయకులు ఆదెప్ప, వెలుగు ఆఫీస్ శీన తదితరులు పాల్గొన్నారు .వ్యవసాయ కార్మిక సంఘం పార్టీలో చేరిన వారికి కండవాలు వేసి ఆహ్వానించారు .చేరిన వారిలో రాము,యోగేంద్ర,శ్రీన,యంగ ముని గణేష్,ఆది,భాను, సాంబ,వెంకటరమణ, ఈశ్వర్,వినోద్ కుమార్, సుబ్బయ్య,అక్కులప్ప,హరి, పీజీ శ్రీనివాసులు, తదితరులు వ్యవసాయ కార్మిక సంఘంలో చేరారు.





## యువత స్వయం ఉపాధి వేటలో ముందుండాలి...! ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, మాచర్ల:నియోజకవర్గ యువత స్వయం ఉపాధి వేటలో ముందుండాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఆదివారం 8వ వార్డు, రోప్ లైన్ నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి తనయుడు రాజారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ అవర్స్ ఛాయ్ హౌస్, టిఫిన్ సెంటర్ ను ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్ల మాడలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ





నల్లమాడ,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 20:- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,దొన్ని కోట కేశవరెడ్డి,కొట్లో మంజూ రెడ్డి,రమణారెడ్డి,కొక్కంటి మంజు నాథ్ రెడ్డి,అబ్బాస్ ఖాన్,చిదంబర్‌రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వెంకటరమణ నాయుడు వెంకటరమణ నాయుడు, బాబావాలి,పాపారాయుడు, మైలే హరి,గ్రామ కమిటీ అధ్యక్షులు ఎం కేశవ,వై నరసింహులు,అమర్నాథ్, మైనార్టీ మండల అధ్యక్షులు అశ్వక్ ఖాన్,డీలర్ వై నరసింహులు,మణికుమారి,పాల అంజనమ్మ ఎస్ కేశవరెడ్డి,ఆటో బాషా,రామప్ప,నాగరాజు, రామప్ప,మహేందర్, అమర్నాథ్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20 లక్కిరెడ్డిపల్లె కు చెందిన జనాబ్ షేక్ మహబూబ్ బాష కుమార్తె వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తదితరులు..



## శివశక్తి ఆధ్వర్యంలో స్కాలర్షిప్ల పంపిణీ





పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 20 విద్యను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా శివశక్తి ఫౌండేషన్ పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు అన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వినుకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా స్కాలర్షిప్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా చీఫ్ విప్ జీవి చేతుల మీదగా విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు. విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం ద్వారా వారి విద్యాభ్యాసానికి దోహదపడుతుందని ఉద్దేశంతో ఫౌండేషన్ స్కాలర్షిప్ల అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

## వంద మంది రౌడీలను తెచ్చుకున్న తొక్కి పట్టి నార తీస్తాం..!

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 20.
పల్నాడులో శాంతియుత వాతావరణ నెలకొల్పేందుకు కట్టుబడి ఉండి ఉన్నావే తప్పు.., కళ్ళు మూసుకుని లేము అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే తాట తీస్తామని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని హెచ్చరించారు. పిన్నెల్లి త్వరలో జైలుకు వెళ్తారని.., అమాయక వైసీపీ నాయకులను కేసుల్లో ఇరికించాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గడచిన 15 సంవత్సరాలలో మాచర్ల నియోజకవర్గానికి ఏం చేశారని..? అన్నదమ్ములు నియోజకవర్గాన్ని దోచుకున్నారని స్పష్టం చేశారు. పచ్చని పల్లెల్లో అలజడి సృష్టించేందుకు రౌడీలకు ఫోన్ చేసి



నియోజకవర్గానికి రమ్మని పిన్నెల్లి ఫోన్ చేస్తున్నాడని.., వందమంది వచ్చిన తొక్కి పట్టిన నారా ఇస్తామని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అచ్చంపేట పీస్ నందు 14బైకులు స్వాధీనం...
### నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేసిన పోలీసులు...




జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, అచ్చంపేట. బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం కు చెందిన యతం వీర భద్ర రావు, అచ్చంపేట మండలం కొండూరు గ్రామానికి చెందిన చొప్పరపు శ్రీను, ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 14 బైక్ లు సుమారు 5,00,000 వరకు విలువ ఉంటుంది. స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబు జన్మదిన సందర్భంగా పెద్ద దర్గాలో ప్రార్థనలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 20, ఒంటిమిట్ట:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్బంగా కడప అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా )లో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫూర్ రెహమాన్ ప్రార్తనలు చేశారు యువతకు రాజకీయ చైతన్యంఅందించిన మార్గదర్శి, స్వర్ణఆంధ్ర ప్రధాత, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నారా చంద్రబాబునాయుడు కి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ, ఇంకా ఎన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలతెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్, నరవకాటిపల్లి మాజీ సర్పంచ్ బి. నాగరాజు, తెలుగుయువత నాయకుడు యం. రవిశంకర్, ఎస్.సి. సెల్ సభ్యులు యం. పెద్ద సుబ్బయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల ఆశాజ్యోతి అభివృద్ధి మార్గదర్శకుడు చంద్రబాబు







**- పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు**
**- పుట్టపర్తి వృద్ధాశ్రమంలో సీఎం చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో యజ్ఞం**
**- పుట్టపర్తి లో అన్నదానం చేసిన తెలుగుతమ్ముళ్లు**
**- కొత్తచెరువు లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పల్లె**
**- భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు.**
**- కార్యకర్తల సమక్షంలో పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**
**- వేడుకల్లో భారీ స్థాయిలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 20:- ప్రజల ఆశాజ్యోతి అభివృద్ధికి మార్గ దర్శకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినులతో కలసి సీఎం బర్త్ వేడుకలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జరుపుకున్నారు. మాజీ మంత్రి చేతుల మీదుగా కేక్ కట్ చేసి విద్యార్థినీలకు కేక్ తినిపించారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు,వృద్ధాశ్రమం లో వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని కమ్మవారి పల్లి రోడ్డు సమీపంలో ఉన్న సాయి అనుగ్రహ వృద్ధాశ్రమంలో చంద్రబాబు నిండు నూరేళ్ళ ఆరోగ్యంగా ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. అక్కడే ఉన్న వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పల్లె కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలకు అన్నదాన కార్యక్రమం అందించే విధంగా ఆర్థిక సహాయం అందిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. అక్కడి నుండి పుట్టపర్తి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా టిడిపి యువ నాయకులు సురేష్ చౌదరి,కృష్ణ ప్రసాద్,కోనంకి గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అక్కడికి వారందరికీ అన్న వితరణ చేశారు.
ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టిన తెలుగు తమ్ముల్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ జన్మ దిన వేడుకల్లో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు రామారావు,లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ గంగన్న, అంబులెన్స్ రమేష్,సురేష్ చౌదరి,కృష్ణ ప్రసాద్, నాగరాజు,టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు పునరుత్థానమే ఈస్టర్ పండుగ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20 మండలంలోని క్రైస్తవులందరూ ఆదివారం నాడు ఈస్టర్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పండగ సందర్భంగా మండలంలోని అన్ని చర్చిలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. మానవాళి కోసం సిలువలో ప్రాణత్యాగం చేసిన ఏసుక్రీస్తు చనిపోయిన మూడో రోజు సమాధి నుంచి తిరిగి లేచిన రోజున ఈస్టర్ పండగ జరుపుకుంటారని రెవరెండ్ ఫాదర్ విజయ్ మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి, లూథరన్ చర్చి, నిష్పు చర్చి మరియు మద్దిరేవుల చర్చిలలో ఈస్టర్



పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ విజయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలను ఆరాధనను నిర్వహించారు. అనంతరం క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన రోజు ఈస్టర్ అని క్రైస్తవులంతా కూడా పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని ఆయన అన్నారు. ప్రభువు చూపించిన శాంతి సహనం పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాల వారు జీవించాలని ప్రభువు శాంతి సందేశాన్ని అందించారు.
ఈస్టర్ పండుగ సందర్భంగా 40 రోజులపాటు ఉపవాసాలు ఉన్న విశ్వాసులు పొదుపు చేసిన ఆహార పదార్థాలు,నగదు, వస్త్రాలను పేదలకు దానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కథొలికా క్రైస్తవ విశ్వాసులు భక్తులు పాల్గొన్నారు.



# భారత దేశం లో సబండ వర్గాలకు న్యాయం చేసిన ఎకైకా వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబేద్కర్

## - కొమ్మిడి మహిపాల్ రెడ్డి (బిజెపి ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు)







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (ఏప్రిల్.20)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-
ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 210వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా కొమ్మిడి మహిపాల్ రెడ్డి (బీజేపీ, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికిపూలమాలవేసి నివాళులు అర్పించారు.
మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం,సోదరభావం పెంపొందించటానికి ఎంతో కృషి చేసారు.బాబాసాహెబ్ అంబెద్కర్. అంబెద్కర్ ఒక వర్గం కోసం ఆలోచించలేదు.
భారతదేశంలో ఉన్న సబండ వర్గాలకోసం ఆలోచించిన వ్యక్తి అంబెద్కర్.అంబెద్కర్ కోసం చేసే ప్రతి కార్యక్రమంలో మా సహాయ సహకారాలు అందిస్తాం అని తెలియజేశారు.ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.మహాత్మా బసవేశ్వర 891 వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది.ఈ సందర్భంగా మీసాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ అయన జీవిత చరిత్ర తెలియజేయటం జరిగింది.బసవేశ్వరుడు (1134-1196) హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకడు.ఈతడిని బసవన్న, బసవుడు అని,విశ్వగురు అని పిలుస్తారు.సమాజంలో కుల వ్యవస్థను,వర్ణభేదాలను,లింగవివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది.లింగాయత ధర్మం స్థాపించారు.కర్ణాటకలోనిబాగేవాడి ఇతని జన్మస్థలం. తండ్రి మాదిరాజు,తల్లి మాదాంబ.చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అవగతం చేసుకున్న బసవనికి కర్మకాండపై విశ్వాసం పోయింది.ఉపనయనం చేయ నిశ్చయించిన తల్లిదండ్రులను వదలి కూడలసంగమ అనే పుణ్యక్షేత్రం చేరిన బసవుడు అక్కడ వేంచేసియున్న సంగమేశ్వరుణ్ణి నిష్ఠతో ధ్యానించాడు. దేవుడు అతని కలలో కనిపించి అభయమిచ్చాడని, దేవుడు ఆనతి మేరకు మంగళవాడ (కళ్యాణ పురం) చేరుకుంటాడు.ఇతడు 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న ఉద్యోగిగా చేరి,అతని భాండాగారానికి ప్రధాన అధికారియై భండారీ బసవడుగ ఖ్యాతినొందాడు. సామర్థ్యమునకు నిజాయితీ తోడుకాగా భక్త భండారి బిజ్జలుని ప్రధానామాత్యుడిగా పదవి అందుకున్నాడు. ఒక వైపు రాజ్యపాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూ బసవన్న వచన సాహిత్యంతో ప్రజలందరినీ కులమతాలకతీతంగా ఏకం చేసారు. బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించింది. ప్రతిరోజు లక్షా తొంభై ఆరువేల మంది జంగములకు మృష్టాన్నములతో అర్చించి అనంతరం తాను భుజించేవాడట,బసవడు తన ఉపదేశాలు ప్రజలకు అందుబాటులో ఉండే రీతిగా వచనాలు వ్రాసాడు.వీటిలో సూక్ష్మమైన తత్త్వం సులువుగా బోధపడేది. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించింది.ఇతడు మొత్తం 64 లక్షల వచనాలు కూర్చినట్లు ప్రతీతి. కానీ,ఈనాడు కొన్ని వేలు మాత్రమే మనకు లభ్యమైనాయి.బసవేశ్వరుడు స్థాపించిన 'అనుభవ మండపం' ఇప్పటి పార్లమెంటు తరహాలో వుండేది. అక్కడ అన్ని రకాల కులాలు,జాతులు తమ సమస్యలు వినిపించేవారు.బసవేశవరుడు తన చేతుల మీదుగా ఒక వర్ణాంతర వివాహం జరిపాడు.అది ఆనాటి సంప్రదాయ వాదులకు నచ్చలేదు.తీవ్ర వ్యతిరేకతకు దారి తీసింది.నూతన దంపదుతులు హత్యకు గురౌతారు.ఈ సంఘటన బసవుని హృదయాన్ని కలచివేస్తుంది.తన అమాత్య పదవిని వదలి బసవేశ్వరుడు కూడలి సంగమేశ్వరుని సన్నిధికిచేరి,కొంతకాలానికిఆయనలోలీనమైపోతాడు. బసవేశ్వరుడు బోధించిన సంప్రదాయమే అనంతర కాలంలో"లింగాయతధర్మం"గా స్థిరపడింది. పాల్కురికి సోమనాథుడు తెలుగులో బసవపురాణం రాశాడు.వైదిక కర్మలంటే చిన్నతనం నుంచీ బసవేశ్వరుడికి పడేదికాదు.ఉపనయనం చేయాలని తండ్రి ప్రయత్నిస్తే బసవేశ్వరుడు ఇంటినుంచి పారిపోయాడు.ఆయన ఉపదేశాలు:మనుషులందరూ ఒక్కటే.కులాలు,ఉపకులాలు లేవు,ఆహారం,ఇల్లు, బట్ట,జ్ఞానం,వైద్యం ఇవి మానవుని కనీస హక్కులు.శివుడే సత్యం,నిత్యం.శివుడుకి రూపం లేదు,శివుడి పేరిట పురాణాలు అసత్యం, విగ్రహారాధననువ్యతిరేకించారు.దేహమే దేవాలయం, వాస్తు,జ్యోతిష్యం అసత్యాలు,స్త్రీ పురుష భేదంలేదు, శ్రమను మించిన సౌందర్యంలేదు,భక్తికన్నా సత్ప్రవర్తనే ముఖ్యం,దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదు,వేదాలు,పురాణాల తిరస్కరణ,యజ్ఞయాగాలు,పూజలుమూఢనమ్మకాలు, స్వర్గ నరకాలు అబద్ధం,దొంగలింపకు,హత్యలు చేయకు అని తెలియజేసారు. బసవన్న కార్ల్ మార్క్స్ కన్నా ముందే సమానత్వం సోషలిజం కోసం పోరాటం చేసారు.రాజ్యాంగం రాసే సమయంలో అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి నిజలింగప్ప బసవన్న గురించి అంబేద్కర్ కి చెప్పినప్పుడు అంబేద్కర్ ఆశ్చర్య పోయారట ఇంత గొప్ప ఆలోచనలు వున్న వ్యక్తి కర్ణాటక కే ఎందుకు పరిమితం అయిపోయారా అని,ఆయన వచనాలను ప్రపంచానికి పరిచయం చేయకుండా కన్నడిగులు ఈ దేశానికి అన్యాయం చేసారని బాధ పడ్డారట.కొందరు బసవన సా.శ.1168లో హత్య గావించబడినని కొందరు చరిత్రకారులు వ్రాసియున్నారు.కాని అతడు సా.శ.1196 వరకు జీవించినని పలు శాసనములు ఆధారములుగా ఉన్నాయి అని తెలియజేసారు యం.అరుణ్ కుమార్.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు
ఎం.అరుణ్ కుమార్.ఆదివారం రోజున సూక్తి జి అంజయ్య చెప్పారు.మీరు సామాజిక స్వేచ్ఛను సాధించనంత కాలం,చట్టం ద్వారా ఏ స్వేచ్ఛను అందించినా ప్రయోజనం ఉండదు అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో మేకల దాస్(అంబేద్కర్ యువజన సంఘం),కే.నర్సింగ్ రావు,బండారి రాందాస్ (అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం,ఈడబ్లూస్ కాలనీ),కె సత్యం,పల్లె మధు సుధ,ఎం సాయి నారాయణ,చెల్లకశ్రీధర్,డి.అభిమన్యు,ఆంజనేయులు గౌడ్,ఎం.అంజయ్య,పి.వీరేశం,కె విక్రాంత్ రెడ్డి,ఎల్ రమేష్ యాదవ్,అనిల్ గౌడ్,మహంకాళి హర్ష వర్ధన్,గంగారాం అంజయ్య,బాలానగర్ గణేష్ గౌడ్,కృష్ణం రాజు,ఈ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల పట్టణం టిడిపి కార్యాలయం లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**- రాష్ట్రం బాగుంటాలంటే సీఎం గా చంద్రబాబు నాయుడు ఉండాలి**
**- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న గురజాల నియోజకవర్గం కూటమి నేతలు కార్యకర్తలు**





జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 20:
గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు కార్యకర్తలతో కలిసి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబు బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యునతి కొరకు ప్రతి క్షణం ఆలోచించే వ్యక్తి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని రాష్ట్రన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని రాష్ట్రం బాగుండాలంటే భవిష్యత్ తరాలు బాగుండాలన్నా మళ్ళీ మళ్ళీ సీఎంగా చంద్రబాబు నాయుడు ఉండాలని కూటమి ప్రభుత్వం 10 నెలల పాలనలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలు చేపట్టమని రానున్న రోజుల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమలు చేస్తారని ప్రతి రోజు ప్రజల్లో ఉంటున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు అభిమానులు పాల్గొన్నారు

# చేయూత ఫౌండేషన్ కు ఫ్రీజర్ బాక్స్ బహూకరించిన:-పులిగిళ్ల శ్రీపతిరావు




జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20: డిండి :-
నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిండి పట్టణంలోఎవరు మరణించిన కులమత బేధం లేకుండాగత కొంతకాలంగా మృతుల కుటుంబాలకు 10,000 /- రూపాయలను ఆర్థిక సాయంగా అందజేస్తున్నారు.ఫ్రీజర్ బాక్స్ లేని కారణంగా గ్రామప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన చేయూత ఫౌండేషన్ సభ్యులు నగదుతో పాటు ఫ్రీజర్ బాక్స్ సమకూర్చాలని భావించారు.దీన్ని దృష్టిలో ఉంచుకున్న డిండి గ్రామంలో గత కొంతకాలంగా వ్యాపార రంగంలో స్థిరపడ్డ ఫౌండేషన్ సభ్యుడైనటువంటి నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం గాజర గ్రామానికి చెందిన లిటిల్ మాస్టర్ స్కూల్ అధినేత,యువ వ్యాపారవేత్త పులిగిల్ల శ్రీపతి రావు సహృదయంతో స్పందించి వారి నానమ్మ పులిగిల్ల లక్షలమ్మ జ్ఞాపకార్థం 60,000 రూపాయల విలువచేసే ఫ్రీజర్ బాక్స్ ను ఆదివారం డిండి చేయూత ఫౌండేషన్ కి బహుకరించారు.
ఈ సందర్భంగా శ్రీపతిరావు మాట్లాడుతూ డిండి గ్రామ ప్రజలు ఫ్రీజర్ బాక్స్ ను ఎలాంటి రుసుము లేకుండావినియోగించుకునేప్రయత్నంచేయాల్సింది గా మానవతా దృక్పథంతో తెలిపారు.
ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు దాత శ్రీపతిరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిండి చేయూత ఫౌండేషన్ సభ్యులు బొల్లె శైలేష్,ఏటి కృష్ణ,బాదమోని శ్రీనివాస్ గౌడ్,ముమ్మడి రమేష్,మునగపాటి శ్రీను,కొట్ర మధు,కయ్యూం, గౌస్,పులిజాల రమేష్,నరేష్ , కొంపల్లి వేణు,పున్న దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 20 :-
నేడు పుట్టపర్తి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 75 వ సీఎం చంద్రబాబు వేడుకలు..



లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు చలపతిరావు ఆధ్వర్యంలో లింగపాలెం మండలం ప్రధాన సెంటర్ లో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి సీఎం కు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ధర్మాజీగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా దర్శన్ మందిరంలో కూటమి నాయకులు ప్రత్యేకపూజలునిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు మోరంపూడి మల్లికార్జునరావు, మునగాల చిన్నీలు, మోరంపూడి వర ప్రసాద్, చెరువుగట్టు రామ్మోహన్రావు, గజ్జ వెంకటేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, పల్లి శ్రీను, వేల్పుల దాసు , పాతూరి మురళీ తాడేపల్లి దాసుబాబు, పిల్లల శ్రీనివాస్, కూటమి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ షఫినాయక్ ఆధ్వర్యంలో విజనరీ ముఖ్యమంత్రి

## నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 20
లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో ఆదివారం నవ్యాంధ్ర రూపశిల్పి, దార్శినికుడు ప్రజ్ఞాశాలి ఓటమిని గెలుపును సమానంగా చూసేటటువంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు లక్కిరెడ్డిపల్లి లో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం డి షఫీ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, బిజెపి మండల అధ్యక్షులు కొండూరు వెంకటరామరాజు,కావలి ఆంజనేయులు, ఎక్స్ ఎం పి టి సి గోవిందు వెంకటేష్,అహ్మద్, పెయింటర్ భాస్కర్, రవీంద్ర చంద్ర రవీంద్ర సంజీవ రాజు సి ఎల్ రాజు కదిరి నరేష్, వేడుక కార్తిక్, చిన్నప్ప, సయ్యద్ మసూద్, ముత్యార్ అహ్మద్, సునీల్, ప్రజలు పాల్గొన్నారు

# దుర్గి లో ఘనంగా జరిగిన సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, దుర్గి, ఏప్రిల్ 20
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లో ఎంపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భారీ కేక్ కట్ చేసి అక్కడికి హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదిగి నేడు ప్రపంచం గుర్తించిన నాయకునిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న నాయకులు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న కృషీవలుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే జూలకంటి కొనియాడారు. ఈ పుట్టిన రోజు వేడుకలో దుర్గి మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో ఖాళీ స్థలాన్ని రైతుల సౌకర్యార్థం

## వాడుకోవడానికి అనుమతి: వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంకు స్థానిక రైతులు తీసుకొచ్చిన వరి కుప్పలతో నిండిపోగా పక్కనే ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్టులో ఉన్న ఖాళీ స్థలాన్ని తాత్కాలికంగా వాడుకోవడానికి మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో రైతులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారితో చరవాణిలో మాట్లాడి రైతుల సౌకర్యార్థం స్థలం కేటాయించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నేడు మార్కెట్ పాలకవర్గ సభ్యులతో మున్సిపల్ కమిషనర్ అట్టి స్థలాన్ని పరిశీలించి రైతుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవి, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.